ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 12
సంచిక : 76
పేజీలు : 3

మంగళవారం, నవంబర్ 04, 2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ





## వైద్య వృత్తి మానవతా సేవకు ప్రతీక

**-విద్యార్థులు నిబద్ధతతో సేవ చేయాలి..**

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



**టీ మీడియా,నవంబర్ 3, కొత్తగూడెం** :వైద్య వృత్తి మానవతా సేవకు ప్రతీక, విద్యార్థులు నిబద్ధతతో సమాజానికి సేవ చేయాలి అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సోమవారం కొత్తగూడెం ప్రభుత్వ వైద్య కళాశాలలోనూతన వైద్య విద్యార్థులు వైద్య వృత్తిలో అడుగుపెట్టిన సందర్భంగా వైట్ కోట్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వైద్య వృత్తి మానవతా సేవకు ప్రతీక అని, ఇది కేవలం ఉద్యోగం కాదు ఇది సమాజానికి అంకితమైన పవిత్ర బాధ్యత అన్నారు. వైద్య విద్యార్థులు రోగుల పట్ల కరుణ, సహానుభూతి, అంకితభావం కలిగి పనిచేయాలి అని తెలిపారు. మీ చేతుల్లో సమాజ ఆరోగ్య భవిష్యత్తు ఉంటుందని, అత్యున్నత వైద్య నైతిక ప్రమాణాలను పాటిస్తూ, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం ప్రతి వైద్యుడి ధర్మం అని అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవల విస్తరణలో యువ వైద్యుల పాత్ర ఎంతో కీలకం అన్నారు. మీరు రాబోయే రోజుల్లో దేశ వైద్య రంగానికి మూల స్తంభాలు అని, ఈ దశలోనే మీరు క్రమశిక్షణ, సమయపాలన, మానవతా దృక్పథం, ప్రజల పట్ల బాధ్యత వంటి విలువలను ఆచరించాలి అని నూతన విద్యార్థులకు సూచించారు. వైద్యునిగా సమాజానికి మీరు చేసే సేవే మీ గొప్పతనం. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, రోగులు అందరికీ గౌరవం ఇవ్వండి. ఈ వైట్ కోట్ కేవలం వస్త్రం కాదు ఇది నైతికత, సేవ, నిబద్ధతలకు ప్రతీక అని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా విద్యార్థులు వైద్య నైతిక ప్రమాణాల పట్ల నిబద్ధత వ్యక్తం చేస్తూ ప్రతిజ్ఞ చేశారు.అనంతరం 150 మంది నూతన వైద్య విద్యార్థులకు కలెక్టర్ చేతులు మీదుగా తెల్లకోటును అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీహరి రావు, కొత్తగూడెం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ రాధామోహన్, వైద్య కళాశాల అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

**గుండాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో**

## సీఆర్ఎం బృందం సమీక్ష

**టీ మీడియా,నవంబర్ 3, గుండాల**



జిల్లాలో అమలు జరుగుతున్న వివిధ ఆరోగ్య కార్యక్రమాలను పరిశీలించేందుకు సీఆర్ఎం బృందం జిల్లాకు చేరుకుంది. ఇందులో భాగంగా గుండాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం సిఆర్ఎం బృందం సందర్శించి వైద్య సిబ్బందితో సమీక్ష నిర్వహించింది. ఈ కార్యక్రమంలో బృందం ప్రతినిధి సింగ్, సభ్యులు, డిఎంహెచ్ఓ జయలక్ష్మి, డాక్టర్ మనీష్ రెడ్డి, డాక్టర్ సుదీప్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ**



**టీ మీడియా,నవంబర్ 3, ఖమ్మం** :ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.కొణిజెర్ల మండలానికి చెందిన నారీ మహిళా సేవా సంఘం సభ్యులు తమకు స్వయం ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా గ్రామీణ అభివృద్ధికి అధికారికి రాస్తూ తగుచర్యలు చేపట్టాలని సూచించారు. ఖమ్మం రూరల్ మండలం పల్లెగూడెం గ్రామానికి చెందిన వాకర్స్ సాగర్ కాల్వ పక్కన ఉన్న రహదారి వద్ద ప్రజలు బహిరంగ మలవిసర్జన చేస్తున్నారని, దీనిని నివారించి అక్కడ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం రూరల్ ఎంపీడీవో కు రాస్తూ ఓడిఎఫ్ స్టేటస్ చెక్ చేసి అక్కడ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.తిరుమలాయపాలేం మండలం జింకల గూడెం గ్రామానికి చెందిన షేక్ ఇమామ్ సాబ్ 1979 లో ప్రభుత్వం అసైన్మెంట్ భూమి సర్వే నెంబర్ 262 నందు రెండు ఎకరాల ఇరవై గుంటల భూమి ఇచ్చారని, నేటి వరకు ఆ భూమి చూపించ లేదని తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా కలెక్టరేట్ ఈ విభాగం పర్యవేక్షకులకు రాస్తూ పరిశీలించి నిబంధన ప్రకారం చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. సింగరేణి మండలానికి చెందిన కె. సురేష్ తమ ఇంటి స్థలాన్ని కొందరు దౌర్జన్యంగా ఆక్రమించుకుని అక్రమ నిర్మాణాలు చేసుకుంటున్నారని, తమకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా డీ.ఎల్.ఎస్.ఏ. కార్యదర్శికి రాస్తూ నిబంధన ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. పెనుబల్లి మండల కేంద్రం బిసి కాలానికి చెందిన జి. కళావతి గ్రామ పంచాయతీ కార్యాలయంలో 1998 నుంచి స్వీపర్ గా పని చేస్తున్నానని, తనకు మే నెలలో 9500 జీతం వచ్చిందని, జూన్ నెల నుంచి తనతో వెట్టి చాకిరి చేయించుకుని 3000 ఇస్తామని పంచాయతీ కార్యదర్శి బెదిరిస్తున్నారని, తనకు పూర్తి జీతం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎంపిడిఓ పెనుబల్లికి రాస్తూ విచారణ చేసి చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ , జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గుంతలో ఇరుక్కున్న స్కూల్ బస్సు

3లో...

**-తప్పిన పెను ప్రమాదం**

# 15న ప్రత్యేక లోక్ అదాలత్

**-న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ రాజగోపాల్**

**టీ మీడియా,నవంబర్ 3,ఖమ్మం:**నవంబర్ 15న ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు, రాజీ చేసుకోవాలను కునే వారు దీనిని సద్వినియోగం చేసుకొని కోర్టు కేసుల నుంచి ఉపశమనం పొందాలని జిల్లా జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. రాజ గోపాల్ అన్నారు. ఖమ్మం జిల్లా కోర్టులోని న్యాయ సేవ సదన్ లో ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహణపై జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ సోమవారం పోలీసు, బ్యాంకర్లు, చిట్ ఫండ్ ప్రతినిధులు, అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. రాజ గోపాల్ మాట్లాడుతూలి లీగల్ సర్వీస్ అథారిటీ తరపున ప్రతి మూడు నెలలకు ఒకసారి జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాజీ చేసుకోవాలనుకునే క్రిమినల్, ఇతర కేసులకు లోక్ అదాలత్ ఒక వేదికగా నిలుస్తుందని అన్నారు.యాక్సిడెంట్, భార్యాభర్తల వివాదాలు, చెక్ బౌన్స్ వంటి వివిధ కేసులను లోక్ అదాలత్ లో రాజీ చేసుకోవచ్చని అన్నారు. ప్రమాద కేసులు లోక్ అదాలత్ లో రాజీ చేసుకుంటే ఒకేసారి పరిహారం




అందించడం జరుగు తుందని ఆయన

మిగతా 3లో



## మట్టిని తరలిస్తే చర్యలు

**మైనింగ్ ఏడీ దినేష్ కుమార్ ఆదేశాలు**

**టీ మీడియా,నవంబర్ 3,అశ్వారావుపేట:**మైనింగ్ శాఖ అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తరలించినా,అక్రమ మట్టి రవాణా చేసినా కఠిన చర్యలు తీసుకోవాలని గనులు %-% భూగర్భ శాఖ సహాయ సంచాలకులు దినేష్ కుమార్ స్థానిక తహశీల్దార్ సీ.హెచ్.వీ రామక్రిష్ణ కు ఆదేశాలు ఇచ్చారు.జిల్లా కలెక్టర్ రితేష్ వి. పాటిల్ ఆదేశాల మేరకు సోమవారం ఆయన తహసీల్దారు రామక్రిష్ణ తో కలిసి ఇటీవల అశ్వారావుపేట గ్రామ రెవిన్యూ పరిది లో మట్టి త్రవ్వకాలు జరిపిన ప్రదేశాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలించి విచారణ చేపట్టారు. త్రవ్వకాలు జరిపిన మట్టిని మండల స్థాయిలో వివిధ అభివృద్ధి పనుల నిమిత్తము మట్టి సరఫరా జరిగినట్లు విచారణలో గుర్తించారు. ఎవరైనా పట్టా భూమిలో మట్టి త్రవ్వకాలు జరిపినా దానికి సదరు పట్టాదారు పూర్తీ బాధ్యత వహించవలసి

మిగతా 3లో

# సింగరేణి మండలంలో ప్రజావాణి నిర్లక్ష్యం




**అధికారుల గైర్హాజరు**
**ప్రతిసారి కనిపించని అటవీశాఖ, ఎక్సైజ్ శాఖ.**
**చర్య తీసుకోవటమే మర్చిపోయిన సింగరేణి తహసీల్దార్**

**టీ మీడియా, నవంబర్ 03, సింగరేణి ( కారేపల్లి):**సింగరేణి మండల తహసీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం అసలు ఉద్దేశ్యం కోల్పోతున్నది. ప్రజల సమస్యలను వినిపించి వెంటనే పరిష్కార మార్గాలు చూపించేందుకు రూపొందించిన ఈ వేదికలో సంబంధిత శాఖలు – అటవీశాఖ, ఎక్సైజ్ శాఖ లు గైర్హాజరు కావడం అలవాటుగా మారింది. ఈ శాఖలపై సింగరేణి తాసిల్దార్ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వెనుక మతలబు ఏమిటో అర్థం కావడంలేదని ప్రజలు గుసగుసలాడుతున్నారు.
ప్రజావాణికి హాజరుకావాల్సిన కొన్ని శాఖల అధికారులు బదులు కేవలం కింది స్థాయి సిబ్బందిని పంపి మొక్కుబడిగా కార్యక్రమాన్ని నెట్టేస్తున్న పరిస్థితి మండలంలో నెలకొంది. మరికొందరు అధికారులు అయితే రిజిస్టర్లో సంతకం పెట్టడం కోసం మాత్రమే వస్తూ, ప్రజల సమస్యలు వినకుండానే కార్యాలయం బయటే తిరుగుతూ వెళ్లిపోతున్నారు. ప్రజావాణికి హాజరైన ప్రజలకు కనీస సౌకర్యాలు లేకపోవడంతో ప్రజలు లలో తీవ్ర అసంతృప్తి వ్యక్తం అవుతుంది. ఈ నిర్లక్ష్య ధోరణి కారణంగా ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లే అవకాశం కోల్పోతున్నారు.ఫలితంగా ప్రజావాణి ప్రభావం తగ్గిపోగా, కార్యక్రమంపై ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో జిల్లా అధికారులు జోక్యం చేసుకుని, మండల స్థాయిలో జరుగుతున్న ప్రజావాణిపై కఠినమైన పర్యవేక్షణ చేపట్టి, హాజరుకాని అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే, ప్రజావాణి ఉద్దేశాన్ని సక్రమంగా అమలు చేస్తూ, ప్రజల ఫిర్యాదుల పరిష్కారంపై స్పష్టతనిచ్చి ఈ కార్యక్రమానికి పూర్వ వైభవం తీసుకురావాలని పలువురు సూచిస్తున్నారు.





## మహిళ దారుణ హత్య

**టీ మీడియా,నవంబర్ 3, ఖమ్మం రూరల్ :** ఖమ్మం జిల్లా ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ముత్తగూడెం గ్రామంలో సోమవారం తెల్లవారుజామున ఓ మహిళ హత్యకు గురైంది. ఆమె కుమారుడు తీవ్ర గాయాల పాలయ్యాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గునిగంటి నాగమణి (45) తన కుమారుడు మహేశ్‌కు తన అన్న మోటపోతుల వెంకన్న కూతురు అఖిలను ఇచ్చి మూడేండ్ల క్రితం వివాహం చేసింది. ఏడాది కాలంగా మహేశ్, అఖిల మధ్య మనస్పర్ధలు తలెత్తాయి. గ్రామ పెద్ద మనుషులు ఇరువురికి నచ్చజెప్పి అఖిలను కాపురానికి పంపడం జరిగింది. కాగా కొద్దీ రోజులకే జ్వరం తదితర సమస్యలతో అఖిల అదే గ్రామంలోని తన పుట్టింటికి వెళ్లింది. సోమవారం మరోమారు వెంకన్న తన కూతురు అఖిలతో పాటు కొడుకు మనోజ్, తన బావమరిది, డోర్నకల్ మండలం దేవుడి సంకీస గ్రామానికి చెందిన హెల్ది వెంకన్నను వెంటపెట్టుకుని తెల్లవారుజామున నాగమణి ఇంటికి వెళ్లాడు. అయితే అఖిల తనకు ఇష్టం లేదని, ఆమె ఇంటికి రావద్దని మహేశ్ తెగేసి చెప్పడంతో వారు వెనుతిరిగి వెళ్లారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు





**టీ మీడియా,నవంబర్ 03, సింగరేణి (కారేపల్లి):**లారీ సడన్ బ్రేక్ వేయటంతో దాని వెనక వస్తున్న మోటర్ సైకిల్ అదుపుతప్పి దానిపై ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు గాయపడిన ఘటన సోమవారం కారేపల్లి మండలం అప్పాయిగూడెం వద్ద చోటుచేసుకుంది. గోవింద్‌తండాకు చెందిన బర్మావత్ వినయ్, బర్మావత్ విఘ్నేశ్వరి లు ఇల్లందు నుండి స్వంత గ్రామం గోవింద్‌తండాకు వస్తున్నారు. ఈక్రమంలో అప్పాయిగూడెం వద్ద ముందు లారీ ,దాని వెనకనే ప్రయాణిస్తున్న మోటర్ సైకిల్ లారీ డ్రైవర్ సడన్ బ్రెక్ వేశాడు. దీంతో వెనక ఉన్న మోటర్ సైకిల్ అదుపుతప్ప క్రింద పడింది. దీంతో విఘ్నేశ్వరి కి తీవ్రగాయాలు అయ్యాయి. బాధితులను ఖమ్మం అసుపత్రికి తరలించారు.



## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### సిఎఫ్ ఎల్ కోఆర్డినేటర్ గుగులోత్ కుమార్

**ఈ మీడియా నవంబర్3, కామేపల్లి :**మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. సైబర్ నేరాలు అనేవి ఇంటర్నెట్, కంప్యూటర్, మొబైల్ వంటి డిజిటల్ పరికరాలను ఆధారంగా చేసుకుని జరిగే నేరాలుఇవి వ్యక్తిగతం, ఆర్థికం, భద్రత పరమైన విషయాల్లో ప్రజలకు, సంస్థలకు, దేశానికి హాని కలిగించే ప్రమాదకరమైన నేరాలుసైబర్ నేరాలుఅంటే కంప్యూటర్ లేదా నెట్‌వర్క్ ద్వారా జరిగే చట్టవ్యతిరేక చర్యలువీటిలో హ్యాకింగ్, వైరస్, ఆన్‌లైన్ మోసాలు, వ్యక్తిగత సమాచారం దొంగిలించడం, బ్యాంకు అఫ్రాడ్, డిజిటల్ హరాస్‌మెంట్ వంటి నేరాలు ఉంటాయి

**సైబర్ నేరాల రకాలు**
వ్యక్తిగత డేటా దొంగి లించడం బ్యాంక్ ఖాతాలను ఖాళీ చేయడం సోషల్ మీడియా ద్వారా మోసహ్యాకింగ్, పాస్‌వర్డ్ స్పామ్ మెసేజ్‌లు, డిజిటల్ స్టాకింగ్, హరాస్‌మెంట్సైబర్ నేరాలు వ్యక్తిగత జీవితాన్ని, ఆర్థిక స్థితిని, భద్రతను తీవ్రంగా దెబ్బతీస్తాయమహిళలు, వృద్ధులు, పిల్లలు ఇంకా సోషల్ మీడియా ఎక్కువగా ఉపయోగించే వారు ఎక్కువగా మోసపోతున్నారు. ఈ కార్యక్రమంలో సి అర్ పి ఉష. ఏఎస్ఐ వెంకటరత్నం. సేర్ప్ సిసి చైతన్య. వివో ఏ సుశీల బాయ్. మాన్సింగ్. బండి కల. గ్రామ సమైక్య అధ్యక్షులు. మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.



## అయ్యప్ప మాలదరులకు నిత్య అన్నదానం ప్రారంభం

**టీ మీడియా, నవంబర్ 3 ,కామేపల్లి:**అయ్యప్ప దీక్షా స్వాముల తో పాటు ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన దైవ భక్తి కలిగి ఉండాలని ఆద్య హాస్పిటల్ ప్రముఖ వైద్యులు డాక్టర్ రాంప్రసాద్ స్థానిక తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ మనోజ్ గున్న అన్నారు సోమవారం సోమవారం సోమవారం స్థానిక సాయిబాబా మందిరంలో అయ్యప్ప ట్రస్ట్ సేవాసమితి అధ్యక్షులు మెంరు అన్నయ్య గురు స్వామి ఆధ్వర్యంలో దీక్ష స్వాములకు నిత్య అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు సంవత్సరాలుగా నిర్విఘ్నంగా సాగుతున్న ఈ కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు ఈ సందర్భంగా జరిగిన సభలో వారు మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని అందులో చేప దీక్ష స్వాములకు అన్నదానం ఎంతో మేలని మాలాధారులు వివిధ వ్యాపకాలలో పనిచేసుకుంటూ వారికి సమయానికి బిక్ష అందించటం ఎంతో గొప్ప విషయం అని వారు కొన్ని ఆడారు దీనిని స్వాములు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు అనంతరం సుమారు 150 మందికి పైగా దీక్ష స్వాములు కు అన్నదానం చేశారు అతిథులకు ఘనంగా సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో మందిర ట్రస్టు చైర్మన్ ఎర్ర నాగార్జున రావు మండల వైద్యాధికారి చందన హైకోర్టు అడ్వకేట్ తాడేపల్లి వెంకటేశ్వర్లు పుల్లయ్య గురుస్వామి జనార్ధన గురుస్వామి భారతమ్మ ఆరుద్రబ్రహ్మం మురళి వివిధ గ్రామాలకు చెందిన స్వాములు పాల్గొన్నారు.

## అఖీఖ వేడుకలో మల్లి బాబు యాదవ్

**టీ మీడియా, నవంబర్ 3, కామేపల్లి:**మండలంలో గోవింద్రాల గ్రామానికి చెందిన సయ్యద్ ఖాసిం –అస్మ దంపతుల కూతురు చి. సయ్యద్ యాస్మిన్ సిద్ధిక – చి.సయ్యద్ తన్వీర్ ల "అఖీఖ " వేడుక కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మేకల మల్లి బాబు యాదవ్ పాల్గొనిచిరంజీవిలను ఆశీర్వదించారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని మల్లి బాబు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భూక్య నాగేంద్రబాబు, పాటిబండ్ల ప్రసాద్ బొడ్డు లక్ష్మీనారాయణ, రాయబరపు కవిరాజు, సయ్యద్ ఇమామ్, గోపి, నరసింహ చారి తదితరులు పాల్గొన్నారు.

## మనోహర్ కు నున్నా పరామర్శ.

**టీ మీడియా,నవంబర్ 3,ఖమ్మం:** కాలుకు గాయమై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ ను సోమవారం నాడు సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని స్వయంగా అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని కోరారు. పరామర్శించిన వారిలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై విక్రమ్, జిల్లా కమిటీ సభ్యులు ఎస్. నవీన్ రెడ్డి, దొంగల తిరుపతిరావు తదితరులు ఉన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడొద్దు

### -బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి

**టీమీడియా, నవంబర్ 3,ఖమ్మం :** రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుతో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు తీవ్రంగా విమర్శించారు. సోమవారం ఒక ప్రకటనలో ఆయన తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు ఎనిమిది వేల కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయి. పేద విద్యార్థుల భవిష్యత్తు నిలిచిపోయే పరిస్థితి వచ్చింది. అయినా ప్రభుత్వం మాత్రం నిశ్చలంగా ఉంది," అని మండిపడ్డారు.. భవిష్యత్తు కాపాడుకునే బాధ్యత ప్రభుత్వానిదేనని ఆయన హితవు పలికారు. "ముఖ్యమంత్రి స్వయంగా విద్యాశాఖను తన ఆధీనంలో ఉంచుకున్నప్పటికీ పేద విద్యార్థులకు ఏ మాత్రం భరోసా కల్పించలేకపోతున్నారు. కనీసం ఇప్పటికైనా ప్రభుత్వం ఫీజు చెల్లింపులపై గ్యారంటీ ఇవ్వాలి. విద్యార్థులు విద్యను వదిలేయకుండా చర్యలు తీసుకోవాలి," అని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల విడుదల కోసం విజ్ఞప్తి చేస్తే, ప్రభుత్వం విజిలెన్స్ దాడుల పేరుతో బెదిరించడం అత్యంత దుర్మార్గమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.



తక్షణమే ప్రభుత్వం విద్యాసంస్థల ప్రతినిధులతో చర్చలు జరిపి, బకాయిలు విడుదల చేసి సమస్యను పరిష్కరించాలని నెల్లూరి కోటేశ్వరరావు స్పష్టం చేశారు.

# సామినేని హత్యపై సమగ్ర విచారణ



## ఆరోగ్య జీవితానికి ఐదు సూత్రాలు

**టీమీడియా, నవంబర్ 3, ఖమ్మం :** పుట్టకోట ప్రాథమిక హై స్కూల్ లో న్యూ లక్ష్య ఎన్జీవో ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆరోగ్యంగా , సంతోషంగా జీవించడానికి ఐదు సూత్రాలు అనే అంశంతో నిర్వహించిన అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా పిల్లల డాక్టర్ కె.వి కృష్ణారావు పాల్గొని మాట్లాడారు . ప్రస్తుతం ఉన్న జనరేషన్లో పిల్లలు ఎక్కువగా మొబైల్ ఫోను వాడుతున్నారని అన్నారు . దీనిని తగ్గించడానికి తల్లిదండ్రులు తగు చర్యలు చేపట్టాలని అలాగే ఆహారం అలవాట్లలో మార్పు తీసుకుని రావాలని సమతుల్య ఆహారం కూరగాయలు , పండ్లు తో పాటు సరైన నిద్ర , పరిశుభ్రత , వ్యాయామం , వినోదం అందించాలని సూచించారు . వ్యక్తిగత పరిశుభ్రత చాలా అవసరం అని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో న్యూ లక్ష్య ఎన్జీవో ఫౌండేషన్ ఫౌండర్ గరిడేపల్లి సత్యనారాయణ , ఎస్ జ్యోతి హెడ్మిస్ట్రెస్ , సుజాత బయాలజీ టీచర్ , పద్మావతి సైన్స్ టీచర్ , నాగలక్ష్మి ప్రైమరీ స్కూల్ టీచర్ మరియు విద్యార్థులు , స్టాప్ తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్లరోడ్డు ప్రమాదం పట్ల

**-మాజీ ఎంపీ నామ దిగ్భ్రాంతి**



**టీ మీడియా,నవంబర్ 3,ఖమ్మం :** చేవెళ్ల మండలం మీర్జాగూడ సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం పట్ల బిఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తాండూరు నుంచి హైదరాబాద్ వెళ్తున్న ఆర్టీసీ బస్సును కంకర లోడుతో వెళు _న్న టిప్పర్ ఢీకొట్టడంతో పలువురు మృతిచెందిన విషయం తీవ్రంగా కలిచివేసిందని పేర్కొన్నారు. బాధితుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అధికారులు సహాయక చర్యలు చేపట్టి, గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని నామ కోరారు. ఈ ప్రమాదంలో చనిపోయిన వారి కుటుంబాలకు నష్టపరిహారం తక్షణమే అందించాలన్నారు. భవిష్యత్తులో ఇటువంటి ప్రమాదాలు జరగకుండా రోడ్డు భద్రతపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.



## గుంతలో ఇరుక్కున్న స్కూల్ బస్సు

**-తప్పిన పెను ప్రమాదం**

**టీ మీడియా,నవంబర్ 3,మిర్యాలగూడ:** 17 మంది విద్యార్థులతో వెళ్తున్న బస్సు ఒక్కసారిగా గుంతలో ఇరుక్కున్న ఘటన సోమవారం సాయంత్రం మిర్యాలగూడలో చోటు చేసుకుంది. వివరాలకు వెళితే%ొ%.పట్టణంలోని ఓ ప్రయివేట్ పాఠశాల బస్ పిల్లలను దించేందుకు వెళ్లగా.. అగ్రిగోల్డ్ కాలనీలో ప్రమాదవశాతు గుంతలో ఇరుక్కొని ఒక వైపు ఒరిగింది. ఆ సమయంలో బస్ లో 17 మంది పిల్లలు ఉన్నారు. అప్రమత్తమైన డ్రైవరు వెంటనే పిల్లలను కిందికి దించారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. పిల్లలకి ఏమి కాకపోవడంతో తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం ఊపిరి పీల్చుకున్నారు.

## 15న ప్రత్యేక లోక్ అదాలత్

తెలిపారు. లోక్ అదాలత్ లో పరిష్కారం చేసుకున్న కేసుల్లో మళ్ళీ ఉన్నత కోర్టులకు అప్పీల్ చేసుకునే అవకాశం ఉండదని అన్నారు. లోక్ అదాలత్ పట్ల గ్రామీణ ప్రజలకు విస్తృతంగా ప్రచారం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. నవంబర్ 15న జిల్లాలోని అన్ని కోర్టులలో ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు దీనిని వినియోగించుకుని కేసులు రాజీ చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మొదటి అదనపు జిల్లా జడ్జి ఉమ, న్యాయమూర్తులు, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు టి. వెంకటేశ్వర రావు, నామినేటెడ్ సభ్యులు న్యాయవాదులు శ్రీనివాసరావు, సంధ్యారాణి, పోలీస్, ఎక్సైజ్, బ్యాంక్ అధికారులు, న్యాయవాదులు, చిట్ ఫండ్, ఇన్సూరెన్స్ కంపెనీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

**-దోషులను శిక్షించాలి**

**-సీపీఐ(ఎం)డివిజన్ కార్యదర్శి**

**భూక్యా వీరభద్రం**



**టీ మీడియా,నవంబర్ 3, వైరా:** కాంగ్రెస్ హత్యా రాజకీయాలను ఖండించాలని, సామినేని రామారావు హత్యపై పోలీసులు నిష్పక్షపాతంగా సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని సీపీఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం డిమాండ్ చేశారు. సోమవారం ఖమ్మం జిల్లా చింతకాని మండలం పాతర్లపాడు గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు సామినేని రామారావును అత్యంత దారుణంగా హత్య చేసిన హంతకులను, హత్య చేయించిన దోషులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) వైరా పట్టణం, రూరల్ కమిటీల ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా భూక్యా వీరభద్రం మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంలోని పెద్దల అండదండలు ఉన్నాయనే ధీమాతో, ప్రభుత్వం, పోలీసులు, చట్టాలు, కోర్టులు తమను ఏమీ చేయలేవనే అహంకారంతో కాంగ్రెస్ గుండాలు హత్యా రాజకీయాలకు తెరలేపారని విమర్శించారు.సీపీఐ(ఎం) ఎదుగుదలను ఓర్వలేక రాజకీయ కక్షతో మదిర నియోజకవర్గంలో సంవత్సర కాలంలో కాంగ్రెస్ గుండాలు రెండు రాజకీయ హత్యలు చేసిన ప్రభుత్వం, పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం పలు అనుమానాలకు తావు ఇస్తుందని ఆయన అన్నారు. హత్య రాజకీయాలతో సీపీ(ఎం) ఎదుగుదలను, ప్రజా ఉద్యమాలను ఆపలేరని అన్నారు. రాజకీయ కారణాలతో సామినేని రామారావును కాంగ్రెస్ గుండాలు హత్య చేసి ఐదు రోజులు అవుతున్నా.. పోలీసులు నిందితులను ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు. పోలిసులు కనీసం నిందితుల సెల్ ఫోన్స్ కూడా స్వాధీనం చేసుకోలేదని అన్నారు. రామారావు హత్యతో కుటుంబం మొత్తం తీవ్ర బాధలో ఉంటే పోలీసులు విచారణ పేరుతో కుటుంబ సభ్యులను పదేపదే వేధింపులకు గురి చేస్తున్నారని ఆరోపించారు.ఒకవైపు తమకు డిప్యూటీ సీఎం అండ ఉందని, తమను ఎవరూ ఏమి చేయలేరని, హంతకులే ప్రచారం చేసుకుంటున్నారని, మరోవైపు కాంగ్రెస్ నాయకులు రామారావు హత్యపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ నాయకుల ప్రోత్సాహం, సహకారంతోనే రామారావును హత్య చేశారని, పోలీసులు ఎటువంటి రాజకీయ ఒత్తిడీలకు లోను కాకుండా నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని కోరారు. హత్యకు సూత్రధారులు, పాత్రదారులు, వారి వెనుక ఉన్న పెద్దలు ఎవరో బయటపెట్టాలని, పోలీసులు హంతకులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా పట్టణం, రూరల్ కార్యదర్శులు చింతనిప్పు చలపతిరావు, బాణాల శ్రీనివాసరావు, డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు మచ్చా మణి, తోట నాగేశ్వరరావు, మాగంటి తిరుమలరావు, నాయకులు గుడిమెట్ల రజిత, హరి వెంకటేశ్వరరావు పైడిపల్లి సాంబశివరావు గుడిమెట్ల మోహన్ రావు, కొంగర సుధాకర్, రాచబంటి బత్తీరన్న, షేక్ నాగుల్ పాషా, బాజోజు రమణ, కిలారు శ్రీనివాసరావు, కారుమంచి జయరావు, షేక్ మజీద్, కామినేని రవి, తోట కృష్ణవేణి, అనుమోలు రామారావు, షేక్ మజీద్ బి, భుక్యా విజయ, మాడపాటి సుజాత నర్వనేని ఆదిలక్ష్మి, చావ కళావతి, మల్లెంపాటి రామారావు, మల్లెంపాటి ప్రసాదరావు, మాడపాటి మల్లికార్జునరావు, షేక్ జమాల్ సాహెబ్, సంక్రాంతి పురుషోత్తమరావు, ఏరువ నిరశింహారావు, పారుపల్లి శ్రీనాథ్ బాబు, కొత్త సీతారామయ్య, మాడపాటి రామారావు, ఓర్సు సీతారాములు, యనమద్ది రామకృష్ణ, నల్లమల కోటేశ్వరరావు, గరిడేపల్లి సుబ్బారావు, షేక్ కాజామియా, నారికొండ అమరేందర్, అమరనేని కృష్ణ, వడ్లమూడి మధు, గుత్తా వాసు, నూకల వెంకటేశ్వరరావు, వేల్పుల మైఖేల్, పాసంగులపాటి చలపతిరావు, షేక్ అబ్దుల్ రహిమాన్, షేక్ జానిమియా, షేక్.బిలాల్ రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మట్టిని తరలిస్తే చర్యలు

ఉంటుంది అని హెచ్చరించారు. ఈ త్రవ్వకాలు అలాగే కొనసాగితే జిల్లా కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్ళి సదరు పట్టాను రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలో పోలిస్, రెవిన్యూ %డ% మైనింగ్ శాఖలు సమన్వయంతో పని చేస్తూ ముందుకు పోతున్నాయని ఏడీ జి.దినేష్ కుమార్ తెలిపారు అలాగే ఇటుక బట్టీ ల గురించి సంబంధిత రెవిన్యూ అధికారులు జారి చేసే నాలా సర్టిఫికేట్ తప్పని సరి అని అన్నారు.అక్రమ మట్టి త్రవ్వకాలు వెంటనే ఆపివేయాలని తెలిపారు.ఇక పై తమ దృష్టికి వచ్చిన వెంటనే కఠిన చర్యలు తప్పవని అన్నారు.



## వ్యవసాయ కూలీకి పాము కాటు

**ఖమ్మం తరలింపు**

**టీ మీడియా, నవంబర్ 03, సింగరేణి (కారేపల్లి):** ఖమ్మం జిల్లా సింగరేణి మండలం కారేపల్లి భారత్ నగర్ కాలనికి చెందిన వ్యవసాయ కూలీ మైఫా స్వరూపకు సోమవారం మధ్యాహ్నం సమయంలో పాము కరిచిన ఘటన గేటు కారేపల్లి లో చోటుచేసుకుంది. స్వరూప పత్తి తీయటానికి కూలీ పనిమీద పక్క గ్రామమైన గేటు కారేపల్లిలోని పత్తి చేనుకు వెళ్లింది. పత్తి తీస్తుండగా ప్రమాదవశాత్తు రక్తపింజర పాము ఆమె కాలుపై కరచింది. వెంటనే తోటి కూలీలు ఆమెను గుర్తించి సమీపంలోని కారేపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అక్కడ ప్రాథమిక చికిత్స అందించిన వైద్యులు ఆమెను మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం స్థిరంగా ఉందని వైద్యులు తెలిపారు.ఈ ఘటనతో స్థానికులలో ఆందోళన వ్యక్తమైంది. గ్రామస్థులు పత్తి చేల్లో జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు హెచ్చరించారు.

## చెక్కు బౌన్స్ కేసులో 6 నెలల జైలు శిక్ష

**టీ మీడియా, నవంబర్ 03, మణుగూరు**

చెక్కు బౌన్స్ కేసులో నిందితునికి 6 నెలల జైలు శిక్ష, రూ.8 లక్షల పరిహారాన్ని చెల్లించాలని మణుగూరు ప్రథమ శ్రేణి జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కంబపు సూరిరెడ్డి శిక్ష విధిస్తూ సోమవారం తీర్పునిచ్చారు. సాక్ష్యాధారాలను పరిశీలించిన మెజిస్ట్రేట్ నేరం రుజువైనందున సత్యనారాయణకు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు. ఫిర్యాదుదారుని తరపున న్యాయవాదులు నగేష్ కుమార్, మధుసూదన్, రమేష్‌లు వాదించారు.




## సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**జూనియర్ కళాశాలలో వ్యక్తిత్వ వికాసం**



**టీ మీడియా,నవంబర్ 03, సింగరేణి (కారేపల్లి) :** విద్యార్థులకు సమయం ఎంతో విలువైనదని దానిని సద్వినియోగం చేసుకోవాలని వ్యక్తిత్వ వికాస నిపుణులు డీ.శ్రీరాం రంజీత్, డీ.సుధాకర్‌లు అన్నారు. సోమవారం కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సహకారంతో ఇన్స్పైర్ అండ్ ఇగ్నిటీ ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాస కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ విజయకుమారి అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్బంగా వ్యక్తిత్వ వికాస నిపుణులు మాట్లాడుతూ విద్యార్థులకు పాజిటీవ్ థింకింగ్, టైం మేనేజ్‌మెంట్, లక్ష్య నిర్ధేశం ఎంతో అవసరమన్నారు. ప్రతి ఒక్కరు జీవన నైపుణ్యాలు, నైతిక విలువలను పెంపోదించుకోవాలని సూచించారు.ఈకార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యపకేతర సిబ్బంది పాన్నారు.